TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 55 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ గురువారం.18.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## స్వేచ్ఛే జీవన విధానం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ప్రపంచ ఉద్యమాల్లోనే సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘనత తెలంగాణ సాయుధ పోరాటానిదని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి చెప్పారు. 'స్వేచ్ఛ' తెలంగాణ ప్రజల జీవన విధానమనీ, ఆ స్వేచ్ఛా సాధన కోసం ప్రాణ త్యాగాలకు సైతం వెనుకాడని జాతి మనదని అన్నారు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వ సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఘన నివాళి అర్పిస్తున్నామని చెప్పారు. బుధవారం హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తొలుత గన్‌పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపానికి సీఎం రేవంత్‌రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం పబ్లిక్‌గార్డెన్‌లో జరిగిన సభలో సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 17 రాచరికానికి గోరీ కట్టి, తెలంగాణ ప్రజాస్వామ్య చరిత్రకు శ్రీకారం చుట్టిన శుభదినమన్నారు. ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజలే రాసుకున్న పోరాట చరిత్ర మనదని చెప్పారు. నిజాం నియంతృత్వంపై సామాన్యుడు సాయుధ పోరాటంతో సాధించుకున్న విజయం వల్లే ఇప్పుడు మనం ప్రజాస్వామ్యాన్ని అనుభవిస్తున్నామని వివరించారు. ఎన్నో ఆశలు, ఆకాంక్షలతో మొదలైన స్వరాష్ట్ర ప్రస్థానం తిరిగి మళ్లీ నియంతృత్వ నిర్బంధంలోకి జారి పోయిన తీరు గడచిన పదేండ్లలో చూశామన్నారు. ఆనాటి సాయుధ పోరాట స్ఫూర్తితోనే నిన్నటి నియంతృత్వ పాలనను ఓడించి, ప్రజా పాలనను తెచ్చుకున్నామన్నారు. అందుకే డిసెంబర్ 7, 2023 కూడా భవిష్యత్ తరాలకు గుర్తుండి పోతుందని చెప్పారు.

ప్రజా ఆకాంక్షల మేరకే పాలన

అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి తమ పాలనలో తావు లేదని సీఎం స్పష్టం చేశారు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నామనీ, ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. తప్పులుంటే సరిదిద్దుకుని పేదల ముఖంలో ఆనందమే లక్ష్యంగా సంక్షేమ చరిత్రను తిరగరాస్తూ ముందుకెళ్తున్నామని స్పష్టం చేశారు. ఏడు దశాబ్దాలుగా తెలంగాణ ఆశిస్తోన్న స్వేచ్ఛ, సామాజిక న్యాయం, సమానత్వమే తమ ప్రభుత్వ ప్రధాన అజెండా అని నొక్కి చెప్పారు. అభివద్ధిలోనే కాదు.. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం విషయంలో కూడా తెలంగాణ దేశానికి రోల్ మోడల్‌గా ఉంటుందన్నారు.

విద్య వజ్రాయుధం

విద్యే మన విజయానికి వజ్రాయుధం అనీ, ఆ లక్ష్యంతోనే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ళు, స్పోర్ట్స్, స్కిల్ యూనివర్సిటీలు వంటి విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టామన్నారు. విద్యపై పెట్టే ఖర్చును భవిష్యత్తు తెలంగాణకు పెట్టుబడిగా భావిస్తున్నామని తెలిపారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం, ఆరుట్ల కమలాదేవి వంటి తెలంగాణ వీర వనితలు పోరాటంలో ముందుడి నాయకత్వ పటిమను చాటారనీ, వారి స్ఫూర్తితో తెలంగాణలోని కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని చెప్పారు. మహిళలతో ఏర్పాటు చేసిన మార్టులు, పెట్రోల్ బంకులు లాభాల్లో నడుస్తున్నాయన్నారు. హరిత విప్లవం నుంచి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుంచి రైతు భరోసా వరకు రైతుల కోసం రూపొందించిన సంక్షేమ పథకాలు ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయన్నారు. దేశంలో ఏ రాష్ట్రం చేయలేని విధంగా తెలంగాణలో 25.35 లక్షల మంది రైతులకు రూ.20,616 కోట్ల రుణలను మాఫీ చేశామన్నారు.

ఇందిరమ్మ రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చామని గుర్తుచేశారు. సన్నాలకు క్వింటాకు రూ.500 బోనస్ ఇస్తున్నామనీ, రైతుల నుంచి చివరి గింజవరకు ధాన్యాన్ని కొన్నామని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్ కోసం 29 లక్షల వ్యవసాయ మోటార్లకుగానూ రూ.16,691 కోట్ల సబ్సిడీని చెల్లిస్తున్నామని చెప్పారు. ఈ ఏడాది 280 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని వివరించారు. తాము అధికారంలోకి వచ్చిన 20 నెలల్లోనే వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు సహా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను ప్రస్తావించారు. 2027 డిసెంబర్ 9 నాటికి ఎస్ఎల్‌బీసీ పూర్తిచేస్తామని చెప్పారు. 2035 నాటికి తెలంగాణ ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఆపరేషన్ సింధూర్ ముగియలే..చిన్న బ్రేకే

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఆపరేషన్ సింధూర్ ఇంకా ముగియ లేదనీ, చిన్న బ్రేక్ మాత్రమే ఇచ్చామని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ విమోచన వేడుకలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. తొలుత సైనిక అమరవీరుల స్థూపం, పటేల్ విగ్రహానికి నివాళి అర్పించారు. అనంతరం పరేడ్‌గ్రౌండ్ సభలో సాయుధ బలగాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ జెండా ఎగురవేశారు. తెలంగాణ సంస్కృతి ఉట్టి పడేలా నిర్వహించిన కళాకారుల ప్రదర్శనలను తిల కించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ఫహల్గాంలో పాక్ ఉగ్రవాదులు దుశ్చర్యలకు పాల్పడ్డార న్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్ ఉగ్రమూకలను, స్థావరాలను అంతమొందించి మన దేశ సత్తా ఏంటో ప్రపంచానికి చూపామని గర్వంగా చెప్పారు. భారత్–పాక్ మధ్య యుద్ధంపై మూడో వ్యక్తి జోక్యం అవసరం లేదని ప్రధాని మోడీ తేల్చిచెప్పారని గుర్తుచేశారు. సరిహద్దుల్లో పాక్.. కాల్పుల విరమణ ఉల్లంఘిస్తున్న ప్రతీసారి భారత్ సమర్థంగా తిప్పికొడుతున్న మన బలగాల పనితీరును కొనియాడారు. ఉక్కు మనిషి వల్లభారు పటేల్ హైదరాబాద్‌కు విముక్తి కల్పించి భారత్‌లో ఏకం చేశారని తెలిపారు.



రాజకీయ పరి పక్వతతో ఆనాటి సంస్థానాలను భారత్‌లో విలీనం చేయ డంలో పటేల్ కృషిని కొనియాడారు. రజాకార్ల అరాచకాలను భరించిన నేల ఇదనీ, వల్లభారు పటేల్ రజాకార్ల పీచమణిచి నిజాంను లొంగదీసుకున్నారని గుర్తుచేశారు.

సభ అనంతరం కంటోన్మెంట్‌లో దివంగత మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఆవిష్కరించారు. కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ మాట్లాడుతూ.. ప్రధాని మోడీ ఆదేశాలతో విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ విముక్తి కోసం పోరాడిన వారిని కేంద్రం గుర్తించి గౌరవిస్తుందని తెలిపారు. నిజాం నిరంకుశ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రాణాలను అర్పించారని గుర్తుచేశారు. సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక తెలంగాణ వైభవాన్ని రక్షించిన విమోచన దినోత్సవాన్ని జరపాలని ప్రధాని మోడీ మన్ కీ బాత్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ..నిజాం రాజ్యంలోని కొన్ని జిల్లాలు కర్నాటక, మహారాష్ట్రలో కలిపారనీ, అక్కడ ప్రతి ఏటా ముక్తిదివస్ జరుపుతున్నప్పుడు తెలంగాణలో ఎందుకు జరపట్లేదని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కర్నాటకలో కూడా కాంగ్రెస్ సర్కారే ఉందని గుర్తుచేశారు. నిజాం రాజు హైదరాబాద్ సంస్థానాన్ని పాక్‌లో విలీనం చేస్తామని లేఖలు రాస్తే పటేల్ సైన్యం ఆపరేషన్ పోలో ద్వారా మన దేశంలో కలిపారని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజరు కుమార్ గారు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు, ఎంపీ ఈటల రాజేందర్, కేంద్ర సాంస్కృతిక శాఖ కార్యదర్శి వివేక్ అగర్వాల్, సీఆర్పీఎఫ్ డీజీ జ్ఞానేంద్ర ప్రతాప్ సింగ్, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రజల అందేలా చూడాలి

భువనగిరి :అమృత్ తెలంగాణ: తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికి అందేలా చూడాలని, జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజా పాలనా దినోత్సవము జరుపుకుంటున్న శుభ సందర్భంగా రాచరిక వ్యవస్థ నుండి ప్రజా పాలనా వ్యవస్థ ఆవిర్భావానికి నాంది పలికిన అమరులైన తెలంగాణ సాయుధ, రైతాంగ పోరాట యోధులకు, స్వాతంత్ర్య సమరయోధులు అందరికీ నా జోహార్లు తెలిపారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ప్రజాపాల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో కీలకమైన రోజు, హైదరాబాద్ సంస్థానం భారత్ యూనియన్‌లో చేరి నేటికి 77 సంవత్సరాలు పూర్తి చేసుకొని 78వ సంవత్సరంలోకి అడుగిడుతున్న శుభ సందర్భంగా హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, పాత్రికేయులు, ఉద్యమకారులకు, కార్మిక, కర్షక, విద్యార్థినీ, విద్యార్థులకు, జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఆనాడు జరిగిన ప్రజా పోరాటాలలో అప్పటి ఉమ్మడి నల్లగొండ జిల్లా కీలక పాత్ర పోషించిందనారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి రావి నారాయణ రెడ్డి , భీంరెడ్డి నర్సింహా రెడ్డి , బొమ్మగాని ధర్మభిక్షమ్ , ఆరుట్ల రామచంద్రరెడ్డి , బద్దం ఎల్లారెడ్డి ,జిట్ట రామచంద్రరెడ్డి , ఆరుట్ల కమలమ్మ , కట్కూరి రామచంద్రారెడ్డి , సుశీల దేవి , సుద్దాల హనుమంతు, బొందుగుల నారాయణ రెడ్డి , కుర్రారం రాంరెడ్డి , గడ్డమీది రామయ్య, గుత్తా సీతారాంరెడ్డి , కొండవీటి గురునాథ రెడ్డి , ఎర్రబోతు రాంరెడ్డి, కోదాటి నారాయణరావు ఇంకా ఎందరో త్యాగధనులు తెలంగాణలో స్వాతంత్రోద్యమాన్ని ప్రభావితం చేశారు. రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మొదటిసారి అసువులు బాసిన దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ ఉద్యమం తీవ్రతరమైనది.

ఆనాటి పోరాటంలో ప్రజలను చైతన్య పరచడంలో తెలంగాణ మహిళలైన చాకలి ఐలమ్మ, మల్లు స్వరాజ్యం , ఆరుట్ల కమలా దేవి కీలక పాత్ర పోషించారు. నల్లగొండ జిల్లా నుంచి బండి యాదగిరి రాసిన "బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లో పోతావు కొడుకో.. నైజాం సర్కారోడో%ా%" పాట సాయుధ పోరాటాన్ని ఉధృతం చేసి రాచరిక ప్రభుత్వం పై తిరుగుబాటు చేయడానికి ప్రజల్లో చైతన్యం రగిలించింది. ప్రపంచ పోరాటాల చరిత్రలో తెలంగాణా సాయుధ పోరాటానికి ప్రత్యేక స్థానం ఉందనారు.

భూస్వామ్య జమీందార్లకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో అప్పటి నల్లగొండ జిల్లాలోని గుండ్రాంపల్లి, కడవెండి, రావులపెంట ప్రాంతాలు ఉద్యమానికి కేంద్ర బిందువులుగా నిలిచాయనీ , 1948 ఆగష్టు 27న జరిగిన భైరాన్ పల్లి కాల్పుల సంఘటన మరవరానిది. ఆ తరువాత 21 రోజులలోనే హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో చేరిందనారు.

మరోవైపు హైదరాబాద్ సంస్థానం భారతదేశం భూభాగం మధ్యలో ఉండటం భవిష్యత్ లో సమస్యలకు దారి తీస్తుంది అని భారత ప్రభుత్వం భావించిందనీ, మరోవైపు ప్రజలపై రజాకార్లు, జమీందార్ల దాడులు పెరిగిన నేపథ్యంలో అప్పటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ , హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో విలీనం చేయాలని నిజాంకు రాయబారం పంపారు.




తమ సంస్థానాన్ని భారత్‌లో విలీనం చేసేందుకు నిజాం అంగీకరించకపోవడంతో 1948 సెప్టెంబర్ 13న భారత సైన్యం రంగంలోకి దిగింది. దీనినే ఆపరేషన్ పోలో అని పిలిచారు. ఓవైపు సాయుధ పోరాటం, మరోవైపు భారత సైన్యం రంగంలోకి దిగడంతో చేసేదేమిలేక అప్పటి నిజాం భారత యూనియన్ లో విలీనానికి అంగీకరించాడు. 1948 సెప్టెంబరు 17 సాయంత్రం డెక్కన్ రేడియోలో ఇండియన్ యూనియన్ లో చేరుతానని ప్రకటించారు. నిజాం లొంగుబాటు తో హైదరాబాద్ సంస్థానాన్ని భారత దేశంలో కలపడం జరిగిందనారు.

హైదరాబాదు సంస్థానం భారత యూనియన్‌లో కలిసినప్పటికీ ఆనాటి కొందరి నాయకుల ప్రోద్బలం ఫలితంగా 1953లో మద్రాసు నుండి విడిపోయి మూడు సంవత్సరాల వరకు కర్నూలు రాజధానిగా చేసుకొని ఉన్న ఆంధ్ర రాష్ట్రంతో తెలంగాణ ప్రాంతాన్ని బలవంతంగా కలపటానికి చేసిన నిర్ణయాన్ని ప్రముఖ తెలంగాణ నాయకులు వ్యతిరేకించినప్పటికి భాషాప్రయుక్త రాష్ట్రాల పేరుతో 1956లో ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పాటు చేశారు. కాలక్రమేణా ఆంధ్ర పాలకుల నిర్ణయాలకు వ్యతిరేకంగా తెలంగాణలో 1969లో ప్రారంభమయిన తొలిదశ ఉద్యమంలో సుమారు 350 మంది అసువులు బాసినారు. ఆ తరువాత మలిదశ ఉద్యమంలో సుమారు 1100 మంది అమరులు అయినారు.

1969లో మొదలైన ఉద్యమం సుదీర్ఘకాలం కొనసాగి ఎంతోమంది అమరవీరుల ప్రాణత్యాగాల అనంతరం, తెలంగాణ మలి ఉద్యమం నీళ్ళు, నిధులు, నియామకాలు అనే ఆత్మగౌరవ నినాదాలతో 2014 జూన్ 2న ప్రత్యేక రాష్ట్ర కలను సాకారం చేసుకుంది. తెలంగాణ సాధన తరువాత ప్రజా సంక్షేమమే ధ్యేయంగా అన్ని రంగాలలో రాష్ట్ర ప్రగతి పథంలో శరవేగంగా అభివృది చెందుతూ, దేశం లోనే తలమానికంగా ఉందన్నారు. జిల్లాలోని 5 నియోజికవర్గాలలో 9 వేల 517 లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు, రైతుభరోసా పథకం, రైతు బీమా, మహాలక్ష్మి, గృహలక్ష్మి పథకాలను అమలు చేస్తూ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులచే ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు తిలకించారు. తెలంగాణ కోసం అమరులైన వారి కుటుంబ సభ్యులను సత్కరించారు.

ఈ కార్యక్రమం లో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ అక్షా%శీ%ష్ యాదవ్, ఏసీపీ రాహుల్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమే : కవిత

హైదరాబాద్ : తెలంగాణ జాగృతి కార్యాలయంలో కల్వకుంట్ల కవిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ప్రజలందరికీ ఆమె తెలంగాణ విలీన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు ఎంకే మొయినుద్దీన్‌ని కవిత ఘనంగా సత్కరించారు.

అనంతరం కవిత మాట్లాడుతూ.. సెప్టెంబర్ 17 తెలంగాణ విలీన దినోత్సవమేనన్నారు. విమోచన దినోత్సవమంటూ ఫెడరల్ స్ఫూర్తికి వ్యతిరేకంగా బీజేపీ కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. తెలంగాణ చరిత్రను వక్రీకరిస్తూ మత విద్వేషాలు రెచ్చగొడుతోందని మండిపడ్డారు. రేవంత్ రెడ్డికి మోదీ మీద ప్రేమ లేకపోతే తప్పుడు ప్రచారం ఆపాలంటూ కేంద్రానికి లేఖ రాయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ విలీనంలో కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదన్నారు. రాచరికపు నీడను అడ్డుపెట్టుకొని భూస్వాములు, దొరలు ఆనాడు చేసిన అరాచకాలకు వ్యతిరేకంగా ప్రజలంతా పోరాటం చేశారన్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని



విధంగా 1942 లో సాయుధ రైతాంగ పోరాటం మొదలైంది. ఆనాటి పోరాట స్ఫూర్తిని ఇప్పటికీ రష్యాన్ యూనివర్సిటీల్లో పాఠాలుగా చెబుతున్నారన్నారు. తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తికి రైతాంగ సాయుధ పోరాటం ఒక ఉదాహరణ అన్నారు.

ఆనాటి నుంచి నేటి వరకు కూడా రాచరికపు పాలనను వ్యతిరేకిస్తామని తెలంగాణ ప్రజలు ప్రతి సందర్భంలో నిరూపిస్తూనే ఉన్నారన్నారు. బీజేపీ నాయకులు ఇది ముస్లిం రాజులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటమని చిత్రీకరిస్తున్నారని తెలిపారు. అది హిందూ, ముస్లింల పోరాటం కానే కాదు. దొరలు, భూస్వాములు, రాచరిక పాలనకు వ్యతిరేక పోరాటమన్నారు. సెప్టెంబర్ 17 అంటే భారత్ లో విలీనమైన రోజుగానే భావిస్తాం. ఇక్కడి గంగా, జమున తెహజీబ్ సంస్కృతిని సెలబ్రేట్ చేసుసునే రోజుగానే చూస్తాం. తెలంగాణ జాగృతిగా మత విద్వేషాలను రెచ్చగొట్టే బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తాం, అబద్ధపు హామీలిస్తున్న కాంగ్రెస్ ను నిలదీస్తూనే ఉంటామని కవిత అన్నారు.

## పికెట్ పార్కులో వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

హైదరాబాద్ అమృత్ తెలంగాణ: జూబ్లీ బస్‌స్టేషన్ పికెట్ పార్కులో ఏర్పాటు చేసిన మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని బుధవారం కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఆవిష్కరించారు. రాజ్‌నాథ్ సింగ్ రిమోట్ ద్వారా విగ్రహాన్ని ఆవిష్కరించి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం రక్షణ శాఖ మంత్రి, ఇతర మంత్రులకు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మదా మల్లికార్జున్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు గజేంద్రసింగ్ షేకావత్, జి.కిషన్‌రెడ్డి, బండి సంజరు, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, కంటోన్మెంట్ బోర్డు సీఈవో మధు కర్ నాయక్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పికెట్ వద్ద భారీ బందోబస్తు.. మీడియాకు నో ఎంట్రీ

కేంద్ర మంత్రి రాక సందర్భంగా పోలీసులు పికెట్ వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియా సహా సాధారణ నాయకులను లోపలికి అనుమతించలేదు. కేవలం వీఐపీలకే ప్రవేశం కల్పించారు. కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తన అనుచరులతో కలిసి రాగా.. పోలీసులు ఆపేశారు. ఎమ్మెల్యే లోపలికి వెళ్లగా.. ఆయన అనుచరులు వెనుదిరిగారు.

బీఆర్ఎస్ నాయకుల ఆందోళన

పలు సమస్యలపై కేంద్ర మంత్రికి వినతిపత్రం ఇవ్వాలని బీఆర్ఎస్ నాయకులు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జక్కుల మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సభ్యులు నళిని వెంకట్రావు, అనిత ప్రభాకర్, పాండు యాదవ్ తదితరులు అక్కడకు చేరుకోగా పోలీసులు లోపలికి అనుమతించలేదు. దాంతో కంటోన్మెంట్ బోర్డు అధికారులు ప్రోటోకాల్ పాటించలేదని ఆరోపిస్తూ వారు ఆందోళన చేపట్టారు. కార్యక్రమం ముగిసిన తర్వాత వాజ్‌పేయి విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.

# జిల్లా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ



జాతీయ జెండా ఎగురవిస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్


అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి వేడుకల్లో భాగంగా త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు పట్టణంలోని జిల్లా పరిషత్ (జెడ్పీ) కార్యాలయంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఉద్యోగులకు, సిబ్బందికి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. ఈ వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జెడ్పి సీఈవో గోవింద్, కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం విశ్వకర్మ జయంతి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరు. నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి



GOVERNMENT OF TELANGANA

ABSTRACT

Irrigation & CAD Department – Administrative approval for the work "Renovation and Upgradation of Beeravally Lift Irrigation scheme on right Bank of Swarna river in Sarangapur Mandal in Nirmal District" for an amount of Rs.69.10 lakhs - Accorded – Orders - Issued.

IRRIGATION & CAD (MI) DEPARTMENT

G.O.Rt.No.207. Dated 11-09-2025

Read:-

From the Engineer-in-Chief (O&M), Hyderabad Letter No.ENC(O&M)/EE-II/ DEE/ AEE/Nirmal(D)/BeravallyL.IScheme/Sarangapur(M)/2025/253, Dated 23.06.2025.

&&&&

ORDER:-

Under the circumstances reported by the Engineer-in-Chief (O&M), Hyderabad in the reference read above and after careful examination of the proposal, Government hereby accord administrative approval for an amount of Rs.69,10,000/- (Rupees Sixty Nine Lakhs and Ten Thousand only) for the work "Renovation and Upgradation of Beeravally Lift Irrigation scheme on right Bank of Swarna river in Sarangapur Mandal in Nirmal District" subject to the following conditions:-

i. The Chief Engineer (I), Adilabad is responsible for the correctness of quantities, datas and provisions made in the estimate.

ii. The Chief Engineer (I), Adilabad shall ensure the approval of design and drawings of OT sluices from the competent authority.

2. The above expenditure shall be chargeable under the Head of Account "2700-01-800-00-26-270-272".

3. The Engineer-in-Chief (O&M), Hyderabad shall take necessary action accordingly.

RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT

To
The Engineer-in-Chief (O&M), I & CAD Department, Hyderabad.
Copy to:
The Director of Works & Accounts, M.J. Market Road, Hyderabad.
The Pay & Accounts Officer, Nirmal.
The P.S. to Principal Secretary to Government.
The P.A. to Special Secretary to Government.
The Addl. Secretary to Government.
Sf/Sc.

// FORWARDED :: BY ORDER //

SECTION OFFICER

ఆర్డర్ కాపీ

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి సారంగాపూర్ మండలంలోని బీరవెల్లి, ఆలూరు గ్రామాల్లో లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణ పనులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలిపారు. బీరవెల్లి గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు రూ.69,10,000/- (అరవై తొమ్మిది లక్షల పదివేల రూపాయలు), ఆలూరు గ్రామ లిఫ్ట్ ఇరిగేషన్ పునరుద్ధరణకు రూ.32,50,000/- (ముప్పై రెండు లక్షల యాభైవేల రూపాయలు) మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఆలూరు లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు సంబంధించి టెండర్ ప్రక్రియ ఇప్పటికే పూర్తయిందని తెలిపారు. ఈ పనులు పూర్తయితే గ్రామాల్లోని రైతులకు నీటి సౌకర్యం లభించి, వ్యవసాయానికి మేలు కలుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. నిధుల మంజూరులో కృషి చేసిన ఎమ్మెల్యే కు గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి వినతి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిసిన ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ హైదరాబాద్ న్యూస్ అదిలాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నిధుల అవసరము పంట నష్టపరిహారం ఏకీకృత పాఠశాల ఏర్పాటు తదితర వాటిపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బుధవారం హైదరాబాద్ లో ఆదిలాబాద్ శాసనసభ్యులు పాయల్ శంకర్ కలిసి వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా ఇటీవల కురిసిన వర్షాల వల్ల నియోజకవర్గంలో అనేక రహదారులు దెబ్బతిన్నాయని వాటి మరమ్మతుల తో పాటు పంట నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం మంజూరు చేయాలని ఆయన కోరారు నియోజకవర్గంలో 5576 మంది రైతులు 8566 ఎకరాల్లో పంటలు నష్టపోయారని ఆయన వివరించారు అదిలాబాదులో వెనుకబడిన వర్గాలతోపాటు అనేకమంది గిరిజనులు ఉన్న నేపథ్యంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేయాలని ఆయన కోరారు అదిలాబాద్ జిల్లా కేంద్రంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పోర్ట్ నిర్మాణానికి అనుకూలంగా ఉన్న నేపథ్యంలో అవసరమైన స్థల సేకరణ చేపట్టి ఎయిర్పోర్ట్ నిర్మాణానికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు

# తెలంగాణ సమైక్యతా దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్




జాతీయ జెండాను ఎగరవేస్తున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : 1948 లో నిజాం నిరంకుశ పాలనకు స్వస్తి పలికి హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలినమైన రోజును తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవంగా పాటిస్తున్న సందర్భంగా బోథ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు అనిల్ జాదవ్ మాట్లాడుతూ రాచరిక వ్యవస్థ నుండి తెలంగాణ సమాజం ప్రజాస్వామిక వ్యవస్థలోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సెప్టెంబరు 17ను 'తెలంగాణ జాతీయ సమైక్యతా దినం'గా పాటిస్తూ 2022 సెప్టెంబరు 16, 17, 18 తేదీలలో మూడురోజులపాటు తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 'తెలంగాణ జాతీయ సమైక్యతా వజ్రోత్సవాల' ప్రారంభ వేడుకలనూ, 2023 సెప్టెంబరు 16, 17, 18 తేదీలలో ముగింపు వేడుకలనూ ఘనంగా నిర్వహించాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# శాసనసభ్యులు అనిల్ జాదవ్ చొరవతో రహదారులకు మహర్దశ

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నెరడిగొండ నుండి బోథ్ వరకు రేనివల్ బీటీ కొరకు రూ. 5 కోట్ల 21 లక్షలు మంజూరు డోంగర్గావ్ నుండి మన్నూర్ వయా కొల్హారి శాంతపూర్ రేనివల్ బిటి కొరకు రూ. 4 కోట్ల 40 లక్షలు మంజూరు బోథ్ నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, ఎన్ని కష్టాలైన ప్రజల శ్రేయస్సే ముఖ్యమని భావించి ఈరోజు ప్రజల ఆశీర్వాదంతో బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిచిన ప్రతీ రోజు నుంచి ఈరోజు వరకు నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ ప్రతిపక్షంలో ఉన్న కూడా ఈరోజు నెరడిగొండ నుంచి బోథ్ వరకు రూ. 5 కోట్ల 21 లక్షలతో బిటి రేనివల్ మరియు గుడిహత్నూర్ మండలంలోని డోంగర్గావ్ నుంచి మన్నూర్ వయా కొల్హారి, శాంతపూర్ వరకు రూ. 4 కోట్ల 40 లక్షలతో బిటి




రేనివల్ మంజూరు చేసి ప్రజల చిరకాల వాంఛలను తొలగించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ ప్రజా సమస్యలే పరమావధిగా కొనసాగుతానని రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని తెలిపారు.

# స్వస్థ నారి - సశక్తి పరివార్ అభియాన్. కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన పార్లమెంట్ సభ్యులు నగేష్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : స్వస్థ నారి సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2008 వరకు నిర్వహించనున్న 8వ జాతీయ పోషణ మాస ప్రారంభం, ప్రధానమంత్రి మాతృవందన పథకం ను దేశవ్యాప్తంగా ప్రధాన మంత్రి లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమం లో పాల్గొని, అనంతరం వైద్యారోగ్య క్యాంపులను జిల్లా కేంద్రం లోని UPHC లో బుధవారం పార్లమెంట్ సభ్యులు జి నగేష్, జిల్లా కలెక్టర్ రాజర్షి షా లాంఛనంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎంపి, జి నగేష్ కలెక్టర్ మాట్లాడుతూ నుండి 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ 2025 వరకు ఆరోగ్యకరమైన మహిళా, ఆరోగ్యకరమైన కుటుంబం కొరకు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో మహిళలు పాల్గొని అవగాహన కల్పించుకోవాలని దేశవ్యాప్తంగా నిర్వహించబోయే ఈ అభియాన్ ద్వారా భారతదేశ ఆరోగ్య ముఖచిత్రాన్ని మార్చేందుకు కృషి చేయబడుతోందని, ఈ కార్యక్రమంలో భాగంగా:

వైద్య ఆరోగ్య శిబిరాలు

8వ జాతీయ పోషణ మాస ప్రారంభం

ప్రధానమంత్రి మాతృవందన పథకం క్రింద ప్రసూతి ప్రయోజనాల పంపిణీ

కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సందర్భంగా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు.

15 రోజుల పాటు నిర్వహించే ప్రధాన కార్యక్రమాలు:



వైద్య సేవలు:

ప్రసూతి వైద్య నిపుణుల ద్వారా సేవలు నేత్ర, చెవి-ముక్కు-గొంతు, దంత, చర్మ మరియు మానసిక వైద్యుల సేవలు

మహిళ / శిశు సంరక్షణ సేవలు

గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, హిమోగ్లోబిన్ పరీక్షలు

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు

ప్రత్యేక సేవలు:

ABHA కార్డు నమోదు (మునుపు పొందని వారికి)

విక్షయ్ మిత్ర వాలంటీర్ గా నమోదు (క్షయ వ్యాధి సహాయార్థం)

రక్తదానం శిబిరాలు

రక్తపోటు, చక్కెర, రక్తహీనత పరీక్షలు, నోటి, రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ స్క్రీనింగ్, లేబి పరీక్షలు, సికిల్ సెల్ పరీక్షలు కార్డుల పంపిణీ

స్వచ్ఛత – పోషణ – అవగాహన:

కిశోర బాలికల కోసం:

రుతుస్రావ శుభ్రతపై అవగాహన

పోషకాహారంపై కౌన్సిలింగ్

ఊబకాయం నివారణ కోసం:

10% చక్కెర వంట నూనె వినియోగాన్ని తగ్గించడం

స్వయం సహాయక బృందాలు, స్థానిక సంస్థల ద్వారా అవగాహన

ఈ కార్యక్రమం ద్వారా ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా, ప్రతి కుటుంబం శక్తివంతంగా ఉండేలా చేయడమే ముఖ్య ఉద్దేశమని, అందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని ఉపయోగించుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, జిల్లా వైద్యాధికారి నరేందర్ రాథోడ్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొDC dc didi excited tc tc ex రేషన్ చైర్మన్ దీపక్ జాన్ , జిల్లా కలెక్టర్ రాజర్షి షా తో కలిసి సమావేశం నిర్వహించారు






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ జిల్లా పర్యటన సందర్భంగా, ఆయన ఆదిలాబాద్ జిల్లా క్రైస్తవ సంఘం అధికారులు పాస్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా, పాస్టర్లు క్రైస్తవ స్మశానవాటికకు భూమి, బీసీ-సీ కుల ధృవీకరణ పత్రం క్రైస్తవ కమ్యూనిటీ హాల్ వంటి వారి సమస్యలను ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా, చైర్మన్ జిల్లా కలెక్టర్ లు వారి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్యామల దేవి, మైనారిటీ సంక్షేమ అధికారి షేక్ కలీం అహ్మద్ , ఫాస్టర్లు, తదితరులు ఉన్నారు.

# జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యాశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.





సమావేశంలో పాల్గొన్న జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి ఈ సమావేశంలో మండలాల వారీగా, పాఠశాల సముదాయాల వారీగా, పాఠశాలల వారీగా వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీ అంశం పై క్లుప్తంగా క్షేత్రస్థాయిలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, సంబధిత అధికారులను వారి పనితీరు పై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఆగస్టు నెల సగటు విద్యార్థుల హాజరు నివేదికలు: టాప్ 5 పాఠశాలలు, అట్టడుగు 5 పాఠశాలలు. పాఠశాల కాంప్లెక్స్ వారీగా: DSE-FRS నమోదు కాని విద్యార్థులు, రిజిస్టర్ కాని సిబ్బంది నివేదిక, ఆధార్ ధృవీకరణ స్థితి, APAAR ID జనరేషన్ నివేదిక., కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, MEOల పాఠశాల సందర్శన నివేదికలు, ప్రీ-ప్రైమరీ పాఠశాలలు అభివృద్ధిపై సమీక్ష., PTM (పేరెంట్స్ టీచర్స్ మీటింగ్) నివేదికలు: అలాగే జూలై, ఆగస్టు నెలల వరకు, కాంప్లెక్స్ వారీగా, మండలాల వారీగా,టాప్ 5, అత్యల్ప 5 పాఠశాలలు.

పాఠశాలల వారీగా:

NT పుస్తకాలు,

యూనిఫాంల ఆన్‌లైన్ పంపిణీ స్థితి.,FLN – ఆక్సిల్ కార్యక్రమాల అమలుపై సమీక్ష., EGS వర్క్, నర్తి గార్డెన్లు, కమ్యూనిటీ సోక్ పిట్స్, రూఫ్‌టాప్ రేన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు.

సమగ్ర శిక్షా అభియాన్ కింద:

మంజూరైన గ్రాంట్లు వినియోగం,

PM శ్రీ పాఠశాలల అభివృద్ధి,

AAPC పనుల పురోగతి పై దాదాపు 4 గంటలకు పైగా సమావేశం నిర్వహించి సమీక్ష సమయంలో ముఖ్య సూచనలు, మార్గనిర్దేశనలు చేశారు. విద్యార్థుల హాజరు మెరుగుపర్చడంలో పాఠశాలల పాలన పట్ల ఆవశ్యక చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో స్వచ్ఛతా హి సేవ స్వచ్ఛోత్సవ్ స్వచ్ఛతా హి సేవ పక్షోత్సవాలు 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ వరకు నిర్వహించనున్న పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి, ఐటిడిఏ పిఓ ఖుష్బూ గుప్తా, ట్రైనీ కలెక్టర్ సలోని, మండల స్థాయి అధికారులు, పాఠశాల కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# చేతివృత్తులకు ఆద్యుడు విరాట్ విశ్వకర్మ

వనపర్తి : అమృత్ తెలంగాణ: భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు శాసనమండలి చీఫ్ విప్ మహేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చిత్రపటానికి పూలు వేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఆయనతోపాటు జిల్లా కలెక్టర్ ఆదర్ష్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ చేతివృత్తులకు ఆద్యుడని చెప్పారు. హిందూ పురాణాల ప్రకారం ఋగ్వేదంలో, కృష్ణ యజుర్వేదంలో సృష్టి కర్తగా విశ్వకర్మను పరిగణిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, జిల్లా అధికారులు, వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మచారి, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ విశ్వ గురువు మోడీ జన్మదిన వేడుకలు....

- కౌటలో నిర్వహించిన మోహన్ రావు పటేల్.
- ప్రభుత్వ పాఠశాల సైన్స్ ల్యాబ్ కు ఫర్నిచర్ అందజేత
- విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మోహన్ రావు పటేల్
- విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలు








విద్యార్థులతో కలిసి మొక్కలు నాటిన మోహన్ రావు పటేల్



మోహన్ రావు ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్

నిర్మల్ జిల్లా బాసర : సెప్టెంబర్ 17 అమృత తెలంగాణ ప్రపంచంలోనే ప్రధాని నరేంద్ర మోడీ, విశ్వ గురువుగా నిలుస్తున్నారని మోహన్ రావు, ప్రజా ట్రస్ట్ చైర్మన్ మోహన్ రావు పటేల్ పేర్కొన్నారు. గురువారం బాసర మండలంలోని కౌటా గ్రామంలో మోహన్ రావు ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు కంటి పరీక్షలు చేశారు. పలువురు విద్యార్థులకు కంటి అద్దాలను ఉచితంగా అందజేశారు. దృష్టిలోపమున్న విద్యార్థులకు ఆసుపత్రిలో ఉచితంగా చికిత్సలు చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకుముందు స్థానిక పాఠశాలలోని సైన్స్ ల్యాబ్ లో అవసరం ఉన్న ఫర్నిచర్ ను ఏర్పాటు చేయిస్తానని వెల్లడించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి ఏక్ పేడ్ మాకే నామ్ అనే నినాదంతో మోహన్ రావు పటేల్ 75 మొక్కలను నాటారు. ఇందులో ఎంఈఓ మైసాజి. %హా×% శ్రీనివాస్. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజయ్య, బాసర మాజీ ఎంపీపీ బాబురావు సోలంకె. మాజీ ఎంపీపీ జాదవ్ సుభాష్ పటేల్. ఐదు గ్రామల మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు ఉపాధ్యాయులు గ్రామస్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# వరదల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకుంటాం: ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య





అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి ఇటీవలి భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలు దెబ్బతిన్న ప్రతి రైతుకు నష్టపరిహారం అందేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య స్పష్టం చేశారు. బుధవారం సోన్ మండలం కడ్తాల్ గ్రామంలో తెగిపోయిన పెద్ద చెరువు కట్టను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి పరిశీలించిన ఆయన, రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వాగు ప్రవాహాలను దాటి చెరువు గట్టుకు చేరుకున్న చైర్మన్, కలెక్టర్ పంట నష్టంపై పరిశీలన జరిపారు. రైతుల బాధలు విన్న అనంతరం చైర్మన్ మాట్లాడుతూ, ఏ ఒక్క రైతు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, పంట నష్టానికి సంబంధించిన ప్రతి ఒక్కరికి నష్టపరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు. అదేవిధంగా వరద ప్రవాహానికి దెబ్బతిన్న రహదారులను కూడా మరమ్మతు చేస్తామని హామీ ఇచ్చారు. రైతులు నష్టపోయిన సుమారు 300 ఎకరాల పంటకు సంబంధించిన నివేదికను వెంటనే సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, చెరువుగట్టుకు మరమ్మత్తులు తక్షణమే చేపడతామని తెలిపారు. రహదారి పునరుద్ధరణ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, వీలైనంత త్వరగా పంట నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, రెవెన్యూ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా పురస్కారాల ప్రధానోత్సవం





జ్యోతి ప్రజ్వల చేస్తున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి పట్టణంలోని సిటి ఫంక్షన్ హాల్లో బుధవారం సాయంత్రం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పురస్కారాల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, నిర్మల్ శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్ కు ఎన్ సి సి విద్యార్థులు ఘన స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనదని తెలిపారు. సమాజ అభివృద్ధికి విద్యనే మూలమని, ప్రతి విద్యార్థిలోని ప్రతిభను వెలికితీయడానికి గురువులు మార్గదర్శకులుగా ఉండాలన్నారు. ఉపాధ్యాయుల కృషితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. జిల్లాలో బాలశక్తి కార్యక్రమం విజయవంతం కావడంలో ఉపాధ్యాయుల పాత్ర విశేషమన్నారు. గత రెండు సంవత్సరాలుగా నిర్మల్ జిల్లా పదో తరగతి ఫలితాల్లో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని గుర్తుచేశారు. వచ్చే ఏడాది పదవ తరగతి విద్యార్థులు 10/10 సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. తన బాల్యంలో గురువుల ప్రోత్సాహం వల్లే ఎదగగలిగానని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, గురు బ్రహ్మ గురు విష్ణు, గురు దేవో మహేశ్వరః%ా% అంటూ ప్రసంగం ప్రారంభించిన ఎమ్మెల్యే, నవ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక భూమిక పోషిస్తున్నారని చెప్పారు. నేటి విద్యార్థులను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి అపూర్వమని అభినందించారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ నిర్మల్ జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలపాలని కోరారు. అనంతరం జిల్లాలో విద్యారంగంలో విశేష సేవలందించిన పలువురు ఉపాధ్యాయులకు శాలువాలు, ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందజేస్తూ ఘనంగా సన్మానించారు. అంతకుముందు వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. వెల్మల్ బొప్పారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు రాసిన అంకురాలు– 2 అనే కథల పుస్తకాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా విద్యాధికారి భోజన్న, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, పురస్కార గ్రహీతల కుటుంబ సభ్యులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గోధూర్ లో తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవ వేడుకలు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 17 మండలంలోని గోదురు గ్రామంలో గ్రామ కూడలిలోఉన్న కళావేదిక వద్ద తెలంగాణ సాయుధ పోరాట దినోత్సవం జరుపుకున్నారు,జెండా ఎగురవేశారు. సాయుధ పోరాట వీరులకు జోహార్లు అంటూ నినదించారు, ఇట్టి కార్యక్రమంలో కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన ప్రముఖ సినీనటులు గోధురు మురళి, మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎడపల్లి వెంకటస్వామి, జాజాల జగన్ రావు, మాజీ సర్పంచ్ వేముల లింగారెడ్డి, సోమ ప్రభాకర్, మెట్టుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భూరం సంజీవ్, రహీమ్,శాంతినికేతన్ స్కూల్ కరస్పాండెంట్ భూరం నారాయణ పాల్గొన్నారు,మాజీ ఎంపీపీ కోటగిరి వెంకటస్వామి మాట్లాడుతూ రజాకర్లకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం విముక్తి కోసం దొడ్డి కొమురయ్య చాకలి ఐలమ్మ మొదలగు అనేక మంది రజాకారులతో పోరాటం చేశారని, 450 మంది అశువులు భాషారని అన్నారు, అప్పటి ఆ పోరాటమే తెలంగాణ విముక్తికి దోహదపడింది అని అన్నారు, ఇలా ఎందరో ప్రాణ త్యాగాలు అర్పించి సాధించుకున్న తెలంగాణలో నేడు రాజకీయం అంటే సేవ అని మర్చిపోయి రాజకీయం అంటే వ్యాపారం అనే విధంగా వార్డు మెంబర్ నుండి మంత్రుల వరకు ధనార్జనే ధ్యేయంగా వ్యాపార దృక్పథంతో రాజకీయం చేస్తూ ప్రజాధనాన్ని కొల్లగొడుతూ ప్రజాధనాన్ని పక్కదారి పట్టించి స్వలాభం పొందుతూ ఒక్కసారి గెలిస్తే చాలు వందల ఎకరాలు వేలకోట్ల ఆస్తులు కూడబెడుతున్నారు ఇదంతా ప్రజాధనం కాదా ప్రజల ఆస్తులు కావా అనే విమర్శించారు నేటి యువత రాజకీయాలకు సేవా దృక్పథంతో రావాలి వ్యాపార దృక్పథంతో కాదు అని సూచించారు, ఏ ఒక్క వ్యక్తి, ఏ ఒక్కరో ,అభివృద్ధి చెందితే దేశం అభివృద్ధి చెందదు ,దేశ ప్రజలు



అందరూ అభివృద్ధి చెందితే, ఆ దేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉంటుంది అని సూచించారు, గత సంవత్సరం టిజిఆర్ ఫోక్స్ యూట్యూబ్ ఛానల్ ద్వారా విడుదలైన ఓటు అమ్ముకోకు అనే పాటను గుర్తు చేసుకోవడం కోసమెరుపు, ఇట్టి కార్యక్రమము మా గోదురు లో ప్రతి సంవత్సరం పార్టీలకు అతీతంగా జరుపుకొనుట విశేషం అని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ముగిసిన పోషణ్ బీ పడాయి బి. శిక్షణ తరగతులు.






అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 17: పోషణ్ మాహ్ కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం. 17-9-2025 నుండి 16-10-2025 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో అబ్ధిదారుల సమక్షంలో అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది స్వస్త్ నారి స్వశక్తి పరివార్ అభియాన్ అనే కార్య క్రమం ద్వారా పిల్లలలో,మహిళలో పోషణ ఆరోగ్య ప్రయోజనాలు,తెలపడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నెల రోజుల పాటు నిర్వహించి ప్రజలలో అవగాహన కల్పించడం కొరకు ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది . ఇట్టి కార్యక్రమానికి ఎంపిడిఓ మహేశ్వర్ రెడ్డి , CDPO మణెమ్మ,సూపర్ వైజర్లు షమీ0సుల్తానా, ,ప్రతిభ, రెండు మండలాల అంగన్వాడి టీచర్లు,DPA ప్రశాంత్,Deo మానస, పాల్గొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం



గెస్ట్ హౌస్ లో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీని శాలువతో సన్మానిస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న షబ్బీర్ అలీ

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ రాష్ట్ర ప్రధాన సలాదారుడు షబ్బీర్ అలీని కలిసిన బోరంచు శ్రీకాంత్ రెడ్డి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్మహమ్మద్ షబ్బీర్ అలీ పెన్ గంగ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . అనంతరం పరేడ్ మైదానంలో నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో మహమూద్ అలీ జాతీయ పథకాన్ని ఆవిష్కరించగా జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ శ్రేణులు వారితో కలిసి జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, జేసీ సంధ్యారాణి, ఎంపీ గోడం నగేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య , %ఎటశీ% ప్రశాంత్ బాజీ రావు పాటిల్, జిల్లా ఉన్నతాధికారులు, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అధ్యక్షులు, సీనియర్ నాయకులతో కలిసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. అనంతరం జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలపై షబ్బీర్ అలీ ప్రసంగించారు. కార్యక్రమంలో మావల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ అట్ల గోవర్ధన్ రెడ్డి, సినియర్ నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, రహీమ్ ఖాన్, సముల ఖాన్, అలీమ్, రెండ్ల రాజన్న,ఆఫ్సర్ ఖాన్, సంటేన తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల్లో తెలంగాణ విమోచన దినోత్సవ సంబరాలు

మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 17, మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామపంచాయితీ లో అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఎగుర వేసి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి గడ్డం సౌజన్య, anm కవిత,ఆశావర్కర్లు విజయ లక్ష్మి, లలిత ,కారోబార్ గోల్కొండ పవన్ లతో పాటు గ్రామ పంచాయితీ సిబ్బంది, మున్సిపాలిటీ సిబ్బంది మరియు బీజేపీ నాయకులు శివరాత్రి వెంకటేష్ , వనతడుపుల రమణాచారి,మోరపాక ధర్మరాజు, దుంపెట నర్సిరెడ్డి,బంటు మారుతి లు,ఫీల్డ్ అసిస్టెంట్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ నాయకులు జరుపుకున్న తెలంగాణ విమోచన దినోత్సవం

మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని బీజేపీ నాయకులు కొత్త బస్టాండ్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద, తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . వారు మాట్లాడుతూ ,నిజాంరాజుల కబంధ హస్తాల నుండి హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందిన రోజు. రెండు వందల సంవత్సరాలు దోపిడీకి , అణిచి వేతకు గురిచేసిన హైదరాబాద్ ప్రాంతాన్ని విముక్తి చేయడం కోసం ఉద్యమంలో ఎందరో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల గౌరవార్థం ప్రతి సంవత్సరం సెప్టెంబర్17 వ తేదీన హైదరాబాద్ తెలంగాణ విమోచన దినోత్సవం జరుపుకోవాలని ప్రభుత్వం



మొగిలిపేట గ్రామపంచాతీ లో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు

నిర్ణయించిందని అన్నారు అనంతరం ప్రాణ త్యాగం చేసిన చాకలి ఐలమ్మ,దొడ్డి కొమురయ్య లాంటి పోరాట యోధుల్ని గుర్తుచేసుకుంటూ,ఆ అమర వీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు ఈకార్యక్రమంలో బీజేపీ గ్రామ అధ్యక్షులు శివరాత్రి వెంకటేష్, ఉపాధ్యక్షులు , మోరాపాక ధర్మరాజు, వనతడుపుల రమణాచారి, మాసుల రాకేష్,బంటు మారుతి, గోల్కొండ గంగారెడ్డి( బాపూజీ) కానుగాంటి గంగారెడ్డి, అంకతి భీమన్న, వంగ మహేష్,పుల్ల హరీష్ కార్య కర్తలుపాల్గొన్నారు

# ఆపదలో ఉన్న వారికి అండగా సీఎం సహాయనిధి - ఆడే గజేందర్

**సీఎం సహాయనిధి చెక్కును అందించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్**




సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామానికి చెందిన బొచ్చే ధనరాజ్ గారికి చెందిన ? 60,000/- వేల రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అందించారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# భారత ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి తదితర గ్రామాలలో బుధవారం భారతదేశ భావి భారత ప్రధాని నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ నాయకులు పాఠశాలలు,గ్రామ పంచాయతీ కుడలలో విద్యార్థులకు,గ్రామస్తులకు భారతీయ జనతా పార్టీ నాయకులు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోగ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ గుమ్మల గంగన్న, బిజెపి నాయకులు గుజ్జెగంగాధర్, ఆరె రమేష్ చంద్ర రెడ్డి ,కోటగిరివెంకటస్వామి, ,సున్నం దశరథం,ఎడిపెల్లి మురళి, అరె రమేష్,ఎడిపెల్లి గంగారెడ్డి, రాపర్తి దేవేంధర్,జోగ దిక్షిత్,అరె మల్లయ్య, కోటగిరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మూలరాంపూర్ గ్రామంలో కండువాల పండగ



ఫ్రెండ్షిప్ కండువాలు ధరించిన యువకులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ములరాంపుర్ గ్రామంలో బుధవారం పురగిరి క్షత్రియ (పెఱక) సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కండువాల పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు తమ స్నేహం మరింత బలపడే విధంగా ఒక్కరికొక్కరు తమ మెడలో కండువలు వేసుకొని కండువాల పండుగను ప్రశాంత వాతావరణంలో సభ్యులు అందరూ కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెటిక పెద్ద సంగం అధ్యక్షులు రాకేష్, నలిమేలా మహేష్,రెంకా రాజేష్, సుంచు రమేష్,రాజేష్, చిన్న రాజన్న,పెద్ద రాజన్న,స్వామి, శేఖర్, మహేష్, నడ్పిరాజన్న, పెద్ద రెడ్డి,సురేష్, కోటి రాజారెడ్డి యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా గ్రంథాలయాన్ని సందర్శించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్



మున్సిపల్ ఈ ఈ తెలియజేస్తున్న ఇస్తున్న ఆడే గజేందర్



కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఉద్యోగాలకు (పోటీ పరీక్షలకు) సన్నద్ధం అయ్యే యువతి, యువకుల కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటుకు చైర్మన్ కలిసి కృషి చేస్తా - ఆడే గజేందర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య ఆహ్వానం మేరకు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బుధవారం జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని సందర్శించారు. గ్రంథాలయం అంతటా తిరిగి అన్ని సెక్షన్‌లను పరిశీలించి పాలు సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేద్దాం అని ఉద్యోగాలకు పోటీ పడే యువతి, యువకుల కోసం ప్రత్యేక హాల్ ఏర్పాటుకు చైర్మన్ కలిసి కృషి చేస్తానని ఆడే గజేందర్ తెలిపారు ఆయన వెంట నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# గోదూరు ,వేములకుర్తి గ్రామాలలో విశ్వకర్మ భగవాన్ జన్మదిన వేడుకలు






ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 17 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం గోదురు కళావేదిక వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం వారు విశ్వకర్మ జయంతి వేడుకలు నిర్వహించారు వేములకుర్తి గ్రామంలోని విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో శ్రీ విశ్వకర్మ భగవాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక రామాలయంలో విశ్వకర్మ భగవాన్ ఫోటో ని పూలమాలతో అలంకరించి పండ్లు నైవేద్యంతో స్వామివారిని పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో వల్ల కొండ శ్రీనివాస్ మట్టల శీను రాజేష్ సినీ నటులుగొదురు మురళి కోటగిరి వెంకటస్వామి జాజాల జగన్ రావు సోమ ప్రభాకర్ సంఘ అధ్యక్షులు బెజ్జరపు శ్రీనివాస్, సభ్యులు నాంపల్లి వెంకటాద్రి, బెజరఫ్ శ్రీకాంత్, కోటగిరి స్వామి, నాంపల్లి గణేష్, కనపర్తి సురేష్, కోటగిరి శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి, నూనె సంతోష్, రామాలయ అర్చకులు రాము తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయన్ పల్లిలో ప్రజా పాలన దినోత్సవం

చారకొండ: అమృత్ తెలంగాణ: మండలంలోని చంద్రాయన్ పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి శ్రీ పాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు,ఆశ, జూలూరు భాగ్యమ్మ, అంగన్వాడి కార్యకర్త చిలికేశ్వరం లోకమ్మ, కాంగ్రెస్ పార్టీ గ్రామ ఉపాధ్యక్షులు కుట్ర సురేష్, గ్రామపంచాయతీ సిబ్బంది జమ్మల కృష్ణయ్య, కుట్ర గెలవయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం.

**జిల్లా పోలీసులకు, ప్రజలకు తెలంగాణ ప్రజాపాలన శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

**1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి విడుదలైన ఒక్కప్పటి హైదరాబాద్ రాష్ట్రం.**

**ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు మరియు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జాతీయ పతాకాన్నీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.**

**సమిష్టి కృషితో ప్రతిరోజు అభివృద్ధి చెందుతున్న రాష్ట్రం తెలంగాణ.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం ఆదిలాబాద్ జిల్లాలోని అన్ని పోలీసు కార్యాలయాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు మరియు జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలకు, సిబ్బందికి తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటగా ప్రముఖుల చిత్రపటాలకు నివాళులర్పించి పోలీసు గౌరవ వందనాలు అన్న జాతీయ పతాకాన్ని సిబ్బంది సమక్షంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని దానికి, ప్రతి ఒక్కరూ మరింత కృత నిశ్చయంతో విధులను నిర్వర్తించి దేశంలోని తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా ఉండే విధంగా గెలిచేందుకు కృషి చేయాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం ఒకప్పటి హైదరాబాద్ రాష్ట్రం 1948 సెప్టెంబర్ 17వ తారీఖున భారత యూనియన్ నందు విలీనమైన సందర్భంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సాధించడానికి కృషి చేసిన మహనీయులపై ప్రతి ఒక్కరికి




జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్

అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్,హసీబుల్లా, పట్టణ సిఐలు, రిజర్వే ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ సిబ్బంది డిపిఓ కార్యాలయం ఏవో భక్త ప్రహ్లాద్, సూపర్డెంట్లు సులోచన సంజీవ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమార్కులకు అండగా అధికారులు.

**పగలు, రాత్రి తేడా లేకుండా మొరం తరలింపు..**

**అటువైపు కన్నెత్తి చూడని రెవిన్యూ,పోలీస్ అధికారులు**



మొరం తవ్వగల దృశ్యం

అమృత్ తెలంగాణ మెట్ పల్లి సెప్టెంబర్ 17: అంత మా ఇష్టం ఎవరు అడ్డు వచ్చిన ఆగేదే లేదు అంటూ అక్రమార్కులు రెచ్చిపోతున్న అధికారులు అటు వైపు కన్నెత్తి చూడరు. ప్రజలు జిల్లా పోలీస్ బాస్ కు పిర్యాదు చేస్తే తప్ప అధికారులు మాత్రం పట్టుకోక పోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటో అర్థం కావడం లేదు. కొంత మంది మైనింగ్ నుండి లైసెన్సు ఉంది అని చెప్పుకునే వారు ఎన్ని గంటల నుండి ఇప్పటి వరకు ఉందో %ు ఎ ఎ% నంబర్ ట్రాక్టర్ నంబర్ ఎంట్రీ చేశారో చెప్పాలి. మరి వీరిని కాదని అధికారులు అండదండల తోనే మొరం మాపియా రెచ్చిపోతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పగలు, రాత్రి అనే తేడా లేకుండా మొరం అక్రమార్కులు అటవీ గుట్టను తవ్వడం మొదలెట్టారు. వివరలోకి వెళ్తే మెట్ పల్లి మండలంలోని చెర్లకొండాపూర్ గ్రామ శివారు లో ఒడ్డెర కాలనీ జాతీయ రహదారిని అనుకోని ఆహ్లాదం,ఆక్సిజన్ పంచె పచ్చని గుట్ట ఉంది. అధికారులు ఉక్కు పాదం మోపుతున్న వీరు ఏమి చేస్తారో చూద్దాం అని విర్రవిగుతున్నారు. ఈ గుట్టను అనుకోని ఆ కాలనీ వాసులకు గతంలో ప్రభుత్వం సాగు చేసుకోవడానికి పట్టాలు ఇచ్చింది. ఇంత వరకు బాగానే వున్నా గుట్ట మొత్తం కుడా ఎర్రటి మట్టి ఉంది. దింతో మొరం మాపియా కన్ను పడింది. ఎలాగైనా మట్టి తవ్వకాలు చేసి అక్రమంగా డబ్బులు సంపాదించాలని రంగంలోకి దిగారు. మొరం తవ్వకాలు ఆపి అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు స్పందించి అక్రమార్కులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com